క్లుప్తంగా

పార్టీ విజయానికి సమష్టి కృషి

–తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి



కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి

సోమల: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. సోమవారం తంబళ్లపల్లెకు వెళ్తూ మార్గ మధ్యంలో సోమలలో కార్యకర్తలతో కొంతసేపు ఆయన ముచ్చటించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు కొనసాగేందుకు మరోసారి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఎన్నికల కోసం ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో బెంగళూరు సాంబయ్య, జయరాం, వేముల హరినాథ, పీఎల్ఆర్ రాజారెడ్డి, షేక్ బాషా, ఆటో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అత్యధిక మెజారిటీ లక్ష్యం

సదుం: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి అత్యధిక మెజారిటీ సాధించడమే లక్ష్యంగా ఇప్పటి నుంచే కృషి చేయాలని పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో బూత్ కమిటీల ఏర్పాటుపై సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, రానున్న ఎన్నికల్లో చిత్తశుద్ధితో పని చేసే వారికి బూత్ కమిటీల్లో స్థానం కల్పించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని, ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎలక్ట్రోరల్ కంట్రోల్ రూం ఇన్‌చార్జి రవితేజారెడ్డి, నాయకులు తిమ్మారెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివారెడ్డి, ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నగదు అందజేస్తున్న ఎమ్మెల్సీ భరత్

కుప్పం రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని 2వ వార్డు హనుమంతు కొటాలు గ్రామానికి చెందిన వైఎస్సార్ సీపీ మద్దతుదారు మునెమ్మ (60) అనారోగ్యంతో సోమవారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ మృతురాలి కుటుంబానికి రూ.10వేలను అందజేశారు. మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ మునిరాజు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

వెండి కిరీటాల సమర్పణ



వెండి కిరీటాలను ఆలయ చైర్మన్‌కు అందజేస్తున్న గోపి కృష్ణారెడ్డి

సోమల: మండలంలోని కామిరెడ్డిగారిపల్లె పంచాయతీ ఇడదలవారిపల్లెలో నూతనంగా నిర్మించిన శ్రీకోదండరామస్వామి ఆలయంలోని దేవతామూర్తులకు నాలుగు వెండి కిరీటాలను పంచాయతీకి చెందిన గోపి కృష్ణారెడ్డి సోమవారం సమర్పించారు. వీటిని ఆలయ చైర్మన్ ఇడదల కృష్ణయ్యకు అందజేశారు. అనంతరం దాతను సన్మానించారు.

శానిటేషన్ భవన నిర్మాణానికి భూమి పూజ

పుంగనూరు: మున్సిపాలిటీ పరిధిలోని ఎన్‌జీఓ కాలనీలో శానిటేషన్ భవన నిర్మాణ పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా ప్రారంభించారు. కమిషనర్ నరసింహప్రసాద్ ఆధ్వర్యంలో భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఎంపీ నిధులతో దీనిని నిర్మించనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, డీఈఈ మహేష్, ఏఈ కృష్ణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

19న ఆత్మగౌరవ సభ



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న డీఈఓ కార్యాలయ సిబ్బంది

చిత్తూరు కలెక్టరేట్ : చిత్తూరులో ఈ నెల 19న నిర్వహించనున్న ఆత్మగౌరవ సభ పోస్టర్లను సోమవారం డీఈవో కార్యాలయంలో ఏపీసీపీఎస్ఈఏ (ఏపీ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్) ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సమీర్ మాట్లాడుతూ సీపీఎస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఆత్మగౌరవ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం సీపీఎస్ ఉద్యోగుల డిమాండ్‌ను పరిశీలించాలని కోరారు. కార్యక్రమంలో డీఈఓ కార్యాలయ సూపరింటెండెంట్లు సత్య, వీజీ రమణ, ఎస్టీఓ నాయకులు మురళి తదితరులు పాల్గొన్నారు.

సంకల్ప బలం.. సంక్షేమ వరం

- ఘనంగా 'ప్రజా సంకల్పయాత్ర' సంబరాలు
- వైఎస్సార్ విగ్రహాలకు నివాళి
- మరోసారి జగనన్నను ఆశీర్వదించాలని ప్రజలకు పార్టీ నేతల వినతి



పుంగనూరు : సంకల్పయాత్ర సంబరాలు నిర్వహిస్తున్న నాగభూషణం, అలీమ్‌బాషా



చౌడేపల్లె: రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద సంబరాలు నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు







సోమలలో..., సదుం : వైఎస్సార్, నేతాజీ విగ్రహాలకు నివాళులు అర్పిస్తున్న నాయకులు, రొంపిచెర్ల : కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ పురుషోత్తం రెడ్డి

పుంగనూరు: ప్రజా సంకల్పయాత్రలో ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 99 శాతం పైగా నెరవేర్చి, ఆదర్శ సీఎంగా చరిత్ర సృష్టించారని రాష్ట్ర జానపద కళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం అన్నారు., సంకల్పపాదయాత్రకు ఆరేళ్లు అయిన సందర్భంగా సోమవారం మున్సిపల్ చైర్మన్ అలీమ్ బాషాతో కలసి దివంగత సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ నవరత్నాలను అందించిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనన్నారు. అన్ని కులాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించి గౌరవించిందన్నారు. దేశంలోనే సంక్షేమ సారథిగా పేరుతెచ్చుకున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలందరూ మరోసారి ఆశీర్వదించి, ఆయనకు అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ అమ్ము, ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు జయరామిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు లలిత, నాగేంద్ర, కౌన్సిలర్లు కొండవీటి నటరాజ, మనోహర్, కిజర్‌ఖాన్, నరసింహులు, జెపి యాదవ్, సాజిదాబేగం, రేష్మా పాల్గొన్నారు.

విప్లవాత్మక మార్పులకు శ్రీకారం ప్రజా సంకల్పయాత్ర

చౌడేపల్లె: ఆంధ్రప్రదేశ్‌లో విప్లవాత్మక మార్పులకు ప్రజా సంకల్పయాత్ర కారణమైందని జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు, ఎంపీపీ రామమూర్తి అన్నారు. సంకల్పయాత్రకు ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం స్థానిక బస్టాండులో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. మాజీ ఎంపీపీలు రెడ్డిప్రకాష్, రుక్మిణమ్మ, పీహెచ్‌సీ కమిటి చైర్మన్ కళ్యాణ్‌భరత్ డీసీసీబీ డైరెక్టర్ రమేష్ బాబు, బోయకొండ పాలక మండలి సభ్యుడు పవన్, మాజీ సభ్యుడు నాగరాజ, ఎంపీటీసీ శ్రీరాములు, సర్పంచులు వరుణ్‌భరత్, కృష్ణారెడ్డి, షంషీర్, నేతలు అల్తాఫ్, ఆనందాచార్యులు, బ్రహ్మానందరెడ్డి, గోవిందయ్య, మంజునాథ్, సద్దాం,శీనప్ప తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం

సోమల: మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ గంగాధరం ఆధ్వర్యంలో స్థానిక వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. ఎంపీపీ ఈశ్వరయ్య,ఏఎంసీ మాజీ చైర్మన్ అమాస మోహన్ మాట్లాడారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నెరవేర్చారన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యతనిచ్చిన జగనన్నకు అండగా ఉందామన్నారు. సింగిల్‌విండో చైర్మన్ డాక్టర్ వెంకటేశ్వరరావు, జేసీఎస్ మండల కన్వీనర్ రాశెట్టి మధు, ఏఎంసీ మాజీ చైర్మన్ నాగేశ్వరరావు, పార్టీ మండల ఉపాధ్యక్షుడు నాగభూషణం రెడ్డి, నేతలు బెంగళూరు సాంబయ్య, పీఎల్ఆర్ రాజారెడ్డి, వేముల హరినాథ, శ్రీరాములు, రమణయ్య, రెడ్డప్ప, జయరాం, వెంకటరమణ, సురేంద్ర రెడ్డి, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

సదుంలో..

సదుం: ప్రతిపక్ష నాయకుడిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన ప్రజా సంకల్ప యాత్రే అధికారంలోకి వచ్చాక పలు సంక్షేమ పథకాలకు కారణమైందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. సంకల్పయాత్ర నిర్వహించి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా సోమవారం సదుంలో వైఎస్సార్ సీపీ నాయకులు కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించారు. దివంగత మహానేత వైఎస్సార్, నేతాజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే చెరుకువారిపల్లెలోను సంబరాలు నిర్వహించారు. ఎంపీపీ ఎల్లప్ప, వైస్ ఎంపీపీ ధనుంజయరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ తిమ్మారెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ రెడ్డెప్పరెడ్డి, సీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, బోయకొండ పాలక మండలి సభ్యుడు భాస్కర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద పార్టీ నేతలు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ, జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంకల్పయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత 99 శాతం నెరవేర్చారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఎన్నికలలో ఇచ్చిన హామీలకు నెరవేర్చిన ఏకైక సీఎం జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. గత టీడీపీ పాలనలో ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలను కనీసం 10 శాతం కూడా అమలు చేయలేదని, రుణ మాఫీ, పసుపు–కుంకుమ పథకాలను తూతూ మంత్రంగా మూడు విడతలు ఇచ్చి చేతులు దులుపుకుందని విమర్శించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మళ్లీ సీఎంగా జగన్‌మోహన్ రెడ్డిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఇబ్రహీంఖాన్, వైఎస్సార్ సీపీ నాయకులు చెంచురెడ్డి, కరీముల్లా, నాగిరెడ్డి, అలీంఖాన్, ప్రసాద్ నాయుడు, భాస్కర్ రెడ్డి, రామ నారాయణ రెడ్డి, శ్రీనాధనాయుడు, విజయశేఖర్, బాలాజి, లక్ష్మయ్య, నాగరాజ, సుబ్రమణ్యం, కె.రవీంద్రనాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే అభివృద్ధి

- తెలంగాణలో ఉంటూ చుట్టపు చూపుగా వస్తున్న చంద్రబాబు
- కుప్పానికి ఎమ్మెల్యేగా ఉన్నా ప్రజల బాగోగులు విస్మరణ
- బాబు ఇక వద్దు.. భరత్‌ను ఆశీర్వదించండి



మహిళలకు సారె ఇస్తున్న ఎమ్మెల్సీ భరత్ సతీమణి దుర్గ

గుడుపల్లె: గ్రామాలలో వైఎస్సార్ సీపీతోనే అభివృద్ధి పరుగులు తీస్తోందని ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్ సతీమణి దుర్గ పేర్కొన్నారు. సోమవారం శెట్టిపల్లె, జోగ్యానూరు, కప్పలనత్తం, గోవిందపల్లె, నల్లగాంపల్లె గ్రామాలలో ఆమె పర్యటించారు. శెట్టిపల్లెలో రూ 30 లక్షలతో సీసీ రోడ్ల పనులను ప్రారంభించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలతో మాట్లాడారు. గ్రామ పంచాయతీలోని 680 కుటుంబాలకు ఆడబిడ్డ సారెగా పసుపు, కుంకుమ, చీరలు ఇచ్చారు. ఏమైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్సీ దృష్టికి తెస్తే ఆయన పరిష్కరిస్తారన్నారు. చంద్రబాబు ఎంతోకాలంగా కుప్పానికి ఎమ్మెల్యేగా ఉన్నా అభివృద్ధి చేసిందేమీ లేదని, ఆయన తెలంగాణ రాష్ట్రంలో ఉంటూ చుట్టపు చూపుగా వచ్చి వెళ్లడం తప్పి ప్రజల బాగోగులను పట్టించుకున్న పాపానపోలేదని విమర్శించారు. ఎమ్మెల్సీ భరత్ స్థానికంగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని, దీనిని గుర్తించి ఆయన్ను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ వరలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు క్రిష్ణమూర్తి, పార్టీ మండల కన్వీనర్ రామక్రిష్ణ, నాయకులు మునెప్ప, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

తప్పిదాలు లేకుండా ఓటర్ల జాబితా



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

పులిచెర్ల(కల్లూరు): రాబోవు ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పిదాలు లేకుండా చూడాలని ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మురళీధర్ ఆదేశించారు. ఓటర్ల జాబితాపై సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షించారు. బూత్‌లవారీగా పరిశీలించి ఎక్కడైనా మార్పులు ఉంటే గుర్తించాలన్నారు. కొత్త ఓటర్లను గుర్తించి అర్హత ఉన్నవారిని జాబితాలో చేర్చాలన్నారు. మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ నాదమునిరెడ్డి, రెడ్డీశ్వరరెడ్డి, ముర్తుజ్ బాషా, రాయల్ మోహన్, పోకలచంద్ర, షుకూర్, రెడ్డి అహమ్మద్, ప్రభాకర్, దామోదర్, గోవిందరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, భాస్కరరెడ్డి, ఆనంద్ పాల్గొన్నారు.

సంగనపల్లెలో 'పోలీసుల పల్లెనిద్ర'



మాట్లాడుతున్న సీఐ ఈశ్వరరెడ్డి

గుడుపల్లె: గ్రామాల్లో కక్షలు, కార్పణ్యాలకు దూరంగా ఉంటూ అందరూ కలసిమెలసి జీవించాలని కుప్పం రూరల్ సీఐ ఈశ్వర్‌రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి మండలంలోని సంగనపల్లెలో పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని రచ్చబండ వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. సీఐ మాట్లాడుతూ, చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. సమస్యలు ఉన్నపక్షంలో అందరి సమక్షంలో చర్చించి సామరస్యంగా సర్దుకుపోవాలన్నారు. కోపతాపాలతో ఘర్షణలకు దిగి, కేసులు పెట్టుకుంటే ఇరుపక్షాలూ నష్టపోతారని హితవు పలికారు. అనంతరం గ్రామ సమస్యలు, స్వంత సమస్యలను కొందరు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. కార్యక్రమంలో ఏఎస్ఐ బాబు, సర్పంచ్ అమరనాథ్, ఎంపీటీసీ వెంకటమ్మ, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

8న విజిలెన్స్ మానిటరింగ్ సమావేశం

కుప్పం రూరల్: ఈనెల 8న బుధవారం ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ సమావేశం తమ కార్యాలయంలో నిర్వహించనున్నట్టు కుప్పం తహసీల్దారు పార్వతమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి వివిధ సమస్యలపై చర్చించనున్నట్టు తెలియజేశారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యులు హాజరు కావాలని కోరారు.

టీచర్‌కు స్వర్ణ కంకణంతో సత్కారం



ఉపాధ్యాయుడు షంషీర్‌ఖాన్‌ను సన్మానిస్తున్న నిర్వాహకులు

బంగారుపాళెం: మండల కేంద్రమైన బంగారుపాళెంకు చెందిన ఉపాధ్యాయుడు జీకే షంషీర్‌ఖాన్‌కు కవితా పురస్కారం లభించింది. తెలంగాణ రాష్ట్రం కరీంనగర్ ఫిలింనగర్‌లో ఆదివారం భవాని సాహిత్య వేదిక ఆధ్వర్యంలో జాతీయ శతాధిక కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు షంషీర్‌ఖాన్ 'ధనమేగా అన్నింటికీ మూలం' అనే కవిత వినిపించారు. ఈ కవిత 'కవన కలశం' అనే పుస్తకంలో ముద్రితమైంది. దాంతో ఉపాధ్యాయుడు షంషీర్‌ఖాన్‌ను భవాని సాహిత్య వేదిక అధ్యక్షుడు డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్, జానపద అకాడమీ తొలి అధ్యక్షుడు డాక్టర్ పొట్లూరి హరికృష్ణ, సినీనటుడు, రచయిత, అక్కిరాజు సుందరరామకృష్ణ స్వర్ణ కంకణం తొడిగి, శాలువ కప్పి, జ్ఞాపికతో సన్మానించారు. మండలానికి చెందిన ఉపాధ్యాయుడు జాతీయ స్థాయి కవితా కవి సమ్మేళనంలో పురస్కారం అందుకోవడంపై పలువురు ఉపాధ్యాయులు, మండల సాహితీవేత్తలు హర్షం వ్యక్తం చేశారు.

10న 'డయల్ యువర్ డీఎం'

పుంగనూరు: ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల 10న పుంగనూరు ఆర్టీసీ డిపోలో డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తామని డీఎం సుధాకరయ్య తెలిపారు. ఉదయం 11 నుంచి 12 గంటల వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తామని, ఫిర్యాదులు, సలహాలు–సూచనలు ప్రజల నుంచి స్వీకరిస్తామన్నారు. సర్వీసుల పరంగా సమస్యలను, సూచనలను 9100941850 సెల్ నంబర్‌కు కాల్ చేసి తెలియజేయాలని కోరారు.

లైసెన్సు లేకుండా టపాకాయలు విక్రయిస్తే చర్యలు

చౌడేపల్లె: లైసెన్సు లేకుండా టపాకాయలను విక్రయిస్తే చర్యలు తప్పవని ఎస్‌ఐ రవికుమార్ హెచ్చరించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు.. ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన లైసెన్సుదారులు మాత్రమే టపాకాయలను నిర్ణీత ప్రదేశంలో మాత్రమే విక్రయించాలన్నారు. రహస్యంగా టపాకాయలు నిల్వలు ఉంచినా వారిపై కేసులు తప్పవన్నారు.

ప్రభుత్వ కళాశాలల్లో నాణ్యమైన విద్యాబోధన

పుంగనూరు: ప్రభుత్వ కళాశాలల్లో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యాబోధన చేస్తున్నట్టు ప్రిన్సిపల్ కమలాకర్ అన్నారు. సోమవారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. ప్రభుత్వాదేశాల మేరకు బాలికల కళాశాలలో అన్ని సబ్జెక్టులలో ప్రమాణాలతో కూడిన విద్యాబోధన చేస్తున్నామని, మౌలిక వసతులు కల్పించి, ఆదర్శమైన కళాశాలగా ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తరచూ పర్యవేక్షిస్తూ , ఉత్తమ ఫలితాలు తెచ్చే దిశగా కృషి చేయాలని కోరారు. సమావేశంలో అధ్యాపకులు విజయకుమారి, జగన్‌మోహన్, రఘు, దేవిక, భారతి, బాలరాజు, చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు పత్తికొండలో ఉచిత వైద్య శిబిరం

గంగవరం: మండలంలోని పత్తికొండ పీహెచ్‌సీలో బెంగుళూరు వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు వైద్యాధికారి మల్లికార్జునరెడ్డి సోమవారం తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ శిబిరం నిర్వహించనున్నట్టు చెప్పారు. క్యాన్సర్, గుండె, బీపీ, షుగర్, కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారు ఇక్కడ వైద్యపరీక్షలు చేసుకోవచ్చని, అవసరమైన వారికి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద మెరుగైన వైద్యసేవలు అందిస్తామన్నారు. దీనిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పరీక్షల్లో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థినుల ప్రతిభ



ప్రతిభ కనబరచిన విద్యార్థినులు

కుప్పం రూరల్: ఎస్వీ యూనివర్సిటీ విడుదల చేసిన మొదటి సంవత్సరం డిగ్రీ మొదటి సెమిస్టర్ ఫలితాల్లో కుప్పం డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరచారని చైర్‌పర్సన్ శాంత తెలిపారు. బీకాం సీఏలో వర్షిక 9.17, భానుప్రియ 9.15, బీఎస్సీ (ఎంపీసీ)లో భవాని 8.9, వీఆర్ అనూష 8.9, బీఎస్సీ (ఎంఎస్‌సీఎస్)లో గుణవతి 8.8, భువనేశ్వరి 8.2 పాయింట్లు సాధించారని చెప్పారు. బీబీఏలో గంగోత్రి 8.6, దీపిక 8.4, బీఎస్సీ (బీజెడ్‌సీ)లో సుమలత 8.5, ప్రవళిక 8.5 పాయింట్లు సాధించి కళాశాల మొదటిస్థానంలో ర్యాంకులు సాధించారని తెలిపారు. విద్యార్థినులను పలువురు అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



అజయ్, హరిహర కుమార్

పెద్దపంజాణి: మండలంలోని శంకరరాయలపేట జెడ్పీ హైస్కూలు 9తరగతి విద్యార్థులు అజయ్, హరిహర కుమార్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్‌ఎం వేదవతి సోమవారం తెలిపారు. ఇటీవలే పూతలపట్టులో జరిగిన బాలుర అండర్–14 సాఫ్ట్‌బాల్ ఎంపిక పోటీలో అజయ్, తుమ్మలగుంట వైఎస్సార్ స్టేడియంలో జరిగిన 100 మీటర్ల పరుగు పందెంలో హరిహర కుమార్ ప్రతిభ చాటి జిల్లా జట్టుకు ఎంపికయ్యారని చెప్పారు. అలాగే 8వ తరగతి విద్యార్థిని బిందు 200 మీటర్ల పరుగు పందెం, హైజంప్ పోటీలలో తృతీయస్థానం సాధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులను పీడీ దొరై, ఉపాధ్యాయులు, పీఎంసీ సభ్యులు అభినందించారు.

మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతాం



బోరు డ్రిల్లింగ్ పనులను ప్రారంభిస్తున్న చైర్మన్

కుప్పం రూరల్: నూతనంగా ఏర్పడిన కుప్పం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని చైర్మన్ డాక్టర్ సుధీర్ అన్నారు. సోమవారం 21వ వార్డులో నీటి సమస్య పరిష్కారానికి రూ.4 లక్షలతో బోరు డ్రిల్లింగ్ పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీస్సులతో కుప్పంను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తామన్నారు. మొదట మౌలిక వసతులు, తరువాత ప్రాధాన్యత వారీగా పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఎక్కడ ఏ సమస్యలు ఉన్నా ప్రజలు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో 21వ వార్డు కౌన్సిలర్ ఎంఆర్ సురేష్, స్థానికులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలో కానిస్టేబుల్‌కు ప్రథమ బహుమతి



రాంబాబుకు క్యాష్ రివార్డు ఇస్తున్న ఎస్పీ రిశాం

సదుం: పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో తమ కానిస్టేబుల్ రాంబాబు ప్రథమ స్థానంలో నిలిచారని ఎస్‌ఐ మారుతి సోమవారం తెలిపారు. పోలీసుల అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా గత నెల 26న చిత్తూరు పోలీస్ అతిథి గృహంలో ఈ పోటీలు నిర్వహించారని, ×సోషియల్ మీడియా దుర్వినియోగం, సైబర్ మోసాల నివారణలో టెక్నాలజీ పాత్ర€ అనే అంశంపై నిర్వహించిన పోటీలో ప్రతిభ చాటిన తమ కానిస్టేబుల్ రూ.5 వేల క్యాష్ రివార్డు ఎస్పీ రిశాంత్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నట్టు ఆయన తెలియజేశారు. రాంబాబును పలువురు అభినందించారు.

పెన్షనర్ల బకాయిలు చెల్లించరూ!



సమావేశంలో మాట్లాడుతున్న గురురాజరావు

పుంగనూరు: రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్ల బకాయిలను చెల్లించాలని పెన్షనర్ల అసోసియేషన్ అసోసియేట్ అధ్యక్షుడు గురురాజరావు విజ్ఞప్తి చేశారు. సోమవారం అసోసియేషన్ కార్యదర్శి రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విశ్రాంత ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, 2018 జూలై నుంచి 2022 వరకు చెల్లించాల్సిన డీఆర్ బకాయిలను చెల్లించాలని కోరారు. అలాగే పెన్షన్ సకాలంలో పంపిణీ చేయాలన్నారు. వివిధ సమస్యలపై చర్చించారు. సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు చంద్రశేఖర్, గంగులమ్మ, కేశవరెడ్డి, సిద్ధలింగం, ఈశ్వర్‌కుమార్‌రెడ్డి, సుబ్రమణ్యం, రాఘవులజెట్టి, సుకుమార్‌బాబు, సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు శిక్షణ



సాఫ్ట్‌బాల్ శిక్షణను ప్రారంభిస్తున్న ఎంపీడీఓ గౌరి

పూతలపట్టు: సాఫ్ట్‌బాల్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు పూతలపట్టు ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు ఎంపీడీఓ గౌరి తెలిపారు. ఆమె సోమవారం శిక్షణా తరగతులను ప్రారంభించారు. రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు బాలికల విభాగంలో మౌనిక, యువశ్రీ, భవిత, పవిత్ర, సల్మా, మహాలక్ష్మి, సోనియా, దీక్షిణ, అనన్య, అనిషా, ద్రాక్షాయిణి, పూజ, ప్రవల్లిక, మంజుల, బాలుర విభాగంలో రోహిత్, దీపక్, ప్రకాష్, శ్రీనివాసులు, పవన్, బాలాజి, లోహిత్, భానుప్రకాష్, వాసు, అజయ్, రాజ్‌కుమార్, మునిజీవన్, జానేష్, ఉమాశంకర్, తరుణ్ ఎంపికైనట్లు పీడీ కృష్ణయ్య, ఢిల్లీరాణి తెలిపారు. ఎంపీడీఓ మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లోనే కాకుండా ఆటల్లోనూ సత్తా చాటాలని సూచించారు. కష్టపడి ఆడి పాఠశాలలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈనెల 11, 12వ తేదీల్లో గుంటూరులో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ చాటి జిల్లాకు పేరు తేవాలని కోరారు.